సరసమైన కథ

# సిరివెన్నెల

## కాతోజు వెంకటేశ్వర్లు

ఈ రాత్రి

నాగవల్లి శృంగార సామ్రాజ్యానికి చక్రవర్తి కాబోతున్నాడు భాను.

ఆమె హృదయక్షేత్రంలో అమృతాన్ని జుర్రుకో అనుకుంటున్నాడు.

యవ్వనపు అంచుల అలలు నిలువెత్తున విసురుతూవున్న వయస్సులో వున్న భాను కండరాన్నీ శృతి పెట్టిన వీణ తీగల్లా బిగుంచుకు పోతున్నాయి.

గుండె సముద్రమై వుంటే ఆ పాటికి ఉప్పొంగినాగవల్లి హృదయపులోతుల్ని, యవ్వన లోయల్ని ముంచేసి వుండేది. స్నిగ్ధ సౌందర్యానికి పెట్టని కోటలా వున్న అయిదున్నర అడుగుల బంగారపుముద్ద నాగవల్లి. మరువలేకుండా వున్నాడు భాను.

భాను ఆలోచనలన్నీ నాగవల్లి గురించే.

ఆమె అందం గురించి.

ఆమె సోయగం గురించి.

తనకంటే పదేళ్లు అధికంగా వున్న వయస్సు గురించి.

యవ్వనపుచూపులగురించి-

అయస్కాంతపు మాలగురించి.

ఊరడింపుగురించి.

వీటన్నిటినీ మించి ఆమెలో దాగివున్న కళాభిమానం గురించి-విపరీతంగా ఆలోచిస్తూనే వున్నాడు భాను. నాగవల్లితో పరిచయం భాను జీవితంలో ఒకమలుపు.

ఒకసాయంత్రం.

కళాభవన్‌లో ఏర్పాటు చేసిన భాను చిత్రకళా ప్రదర్శనను తిలకించుటకు వచ్చిన వారిలో నాగవల్లి ఒకరు.

పెయింటింగ్స్‌ను తాదాత్మ్యతతో చూస్తూ, డిస్కషన్‌చేస్తూ పరిచయమైంది. ఆపరిచయం స్నేహంగా మారింది. ఒక్కోచిత్రాన్ని ఎంతో శ్రద్ధతో చూస్తుంది. తర్కిస్తుంది.

ముగ్ధురాలైంది. అరమరికలు లేకుండా ఎంతో చనువు తీసికోని మాట్లాడింది.

భానును కాఫీకి రమ్మని ఆహ్వానించింది నాగవల్లి, ఎవ్వరీ నాగవల్లీ? ఏమో!

మరునాడు సాయంత్రమే వెళ్లాడు భాను.

గది అందంగా వుంది. నీట్‌గా సర్దివుంది. ఎక్కడి అందాలను అక్కడే అందంగా అమర్చుకున్న ఆమెలాగే, ఆమెవుండే గది కూడ ఆ అందాల అతివ సౌందర్య పిపాసను అద్దంలా చూపెడుతోంది. ఎంతో సాదరంగా గదిలోకి ఆహ్వానించింది. బుక్‌షెల్ఫ్‌లు, సోపాసెట్స్, టీపాయ్, ఫ్లవర్ వేజులు, గోడలకు అందమైన పెయింటింగ్స్, నీలం రంగు ఛాయలు నింపే కర్టెన్లతో, ఎరుపు బ్రౌను రంగుల లతలతో అల్లిన తివాచీలతో సుందరంగా, కళాత్మకంగా వుందా గది. కూర్చోమని చెప్పి, లోపలికెళ్లింది నాగవల్లి.

భాను హృదయం పూలమెక్కయి విరబూసిన పూవుల గుభాళింపుతో ఎంతో హాయిగ వుంది.

ఏవేవో ఆలోచనలు.

సుగంధాన్నిచ్చే మల్లెల చాటుగా దోబూచులాడిన తుమ్మెదల్లాగ భాను మెదడులో ఎన్నో కోరికలు కేరింతలు కొట్టాయి.

నాగవల్లిచూపుల్లో మత్తుంది.

అయస్కాంతపు పదునుంది.

మనస్సు ఆ చూపుల సంకేతాలను అందుకుంది.

స్వయంగా కాఫీ తెస్తున్న నాగవల్లిని చూసి ఆశ్చర్యపోయాడు. ఆనందం పట్టలేకపోయాడు. నవనీతం నిలవుంచినపుడు స్రవించే మధుదార శరీరానికి పూతపెట్టినట్లున్న ఆమె యవ్వనం నిండుగా ప్రవహించే గోదావరిలా వుంది.

ఆమె నడకతీరు – ఆ పాదాల సవ్వడి – ఆ పోయగం ——యవ్వన అంచుపై దోబూచు లాడుతున్న భానుకు స్వర్గంలో వున్నట్లుంది.

ఎంతో ఆదరంగా, పరాయివ్యక్తి అని అనుకోకుండా, స్వంత మనిషిలా చనువు చూపిం చిన నాగవల్లి మనస్తత్వం అర్థంకాలేదు భానుకు.

యిలా ఎన్నో సాయంత్రాలు గడిపారు.



ఎన్నో విషయాలు మాట్లాడుకున్నారు.

తనలోని కళాకారుడు క్షణిక ఆనందానికి లోనుకాక శాశ్వతమైన కళను సృష్టించే పథంలో నడవాలంటుంది. ప్రపంచ ఖ్యాతి గాంచిన చిత్రకారుల లిస్టులో

తన భాను వుండాలని కోరుకుంటుంది. పికాసోనుండి పిల్లికార్టూనిస్టువరకూ, వారి చిత్రాలగురించి వివరిస్తూ గంటలు తరబడి లెక్చరిస్తూవుంటుంది.

ఒక్క చిత్రలేఖనం గురించేకాదు.

సాహిత్యం గురించి,

రాజకీయం గురించి,

ఆర్థిక రంగం గురించి,

రాజీవ్‌గాంధీ గురించి రాకెట్లను గురించి యిలా ఎన్నెన్నో విషయాలు చర్చిస్తూ వుంటుంది.

'షిఈజ్ ఎన్ ఎన్సైక్లోపెడియా ఆఫ్ కల్చర్ అనిపిస్తుంది. ఆమె మానసిక ఆలోచనల్ని బాగా స్టడీ చేశాడు – కానీ, ఆమెలోని 'లోతు' తెలుసుకోలేక పోయాడు.

'మోడల్'గా భానుముందు ఎన్నో భంగిమల్లో కూర్చొంది. నిల్చొంది. భాను చేతిలోని కుంచెల్లో రంగురంగుల రూపాల్ని చూపింది. అద్భుతమైన పెయింటింగ్స్ సృష్టించేందుకు నాంది పలికింది.

మానసికంగా యిద్దరూ ఎంతో దగ్గరయ్యారు.

ఈ స్నేహానికి పరమావధి ఏంటి?


భాను ఒక మబ్బు తునకైతే పన్నీరు కురిపి వుండేవాడు. కానీ, అది రక్తమాంసాల ముద్ద. కనుక భానులో మమతాను రాగాలతో పాటు, శారీరక కోర్కెలు కూడా పెరిగి, స్వేచ్ఛా విహంగంలా, మనసు తిరిగి తిరిగి నాగవల్లి యవ్వనం చుట్టూ పెనవేసుకుంది. హృదయ కవాటాన్ని తెరచి ఎనలేని ఆనందాన్ని చవిచూడాలను కున్నాడు. యవ్వన మాధుర్యాన్ని దోసిళ్ళతో ముంచుకొని త్రాగాలను కున్నాడు. పొడవైన తలనీలాలవెనుక సయ్యాటలాడలనుకున్నాడు. సొగసులోను ఆకంటి మిసమిసలను ముద్దెట్టుకోవాలనుకున్నాడు.

సుధాకలశాలవంటి పాలిండ్లమాటున నిద్దర పోవాలనుకున్నాడు – లయబద్ధంగా అడుగులు వేసే పాదాలను పెదాలతో తాకాలనుకున్నాడు. సన్నని నడుముకు తల నానిచ్చి, చంద్రుని చుట్టూ దోబూచులాడే మబ్బుల్లాంటి ముఖంమీది వెంట్రుకలను సుతారంగా తొలగిస్తూ, ఎరుపెక్కిన బుగ్గల్లోని పాలను పిండుకోవాలనుకున్నాడు.

ఇలా ఎన్నెన్నో కోర్కెలను నింపుకొన్న భాను ఓ సాయంత్రం . ఎలాగైనా 'కోర్కెతీర్చమని' అడగాలని నిర్ణయించుకొని నాగవల్లి ఇంటికెళ్లాడు.

కాలింగ్ బెల్‌నొక్కాలనుకున్నాడు.

కానీ, నొక్కలేదు.



కొన్ని నిమిషాలు నిశ్శబ్దంగా, కురుక్షేత్రంలో ధైర్యం కోల్పోయిన అర్జునునిలా నిలబడ్డాడు. చేసేది, నడిపించేది నేనే అని బోధించి, ధైర్యం ఇచ్చిన శ్రీకృష్ణునిలా 'మనస్సు' విజిల్ వేసింది.

బెల్ నొక్కాడు. 'కమ్ఇన్' అన్న మధుర మైన పిలుపుతో తలుపు తీసి లోపలికి అడుగు పెట్టాడు.

అసలే ఆమె చాలా అందగత్తె.

మంచి యవ్వనంలో పొంగిపొర్లుతుంది. అప్పుడే స్నానంచేసి వచ్చిన ఆమె అద్దంముందు నిల్చొని తన అందచందాల్ని చూసుకోవటం భాను కంటపడింది.

అగ్ని పర్వతంలా కుతకుత ఉడికి పోతున్నాడు.

"కూర్చోభాను" అన్న ఆమె పిలుపు విరహోత్కంఠితమై సుఖరతికేళిలో తేలియాడి నట్లనిపించింది.

రతిదేవిలా వుందామె.

మంచుపోనలో జలకమాడిన ఎర్రకలువ వలెవుంది. పారిజాత సుగంధాన్ని గ్రోలుతూ కులుకులొలికే మధురమైన ఊహలతో మనస్సు అయితొప్పింది. ఎంతో నిగ్రహించుకున్నాడు మనస్సును. అనుభవించాల్సిన కాలం కరగి పోతూందని గుర్తుచేస్తూ గంటలు మ్రోగించింది గోడకున్న గడియారం. నిమిషాల సెకండ్ల ముల్లుచేసే సవ్వడి గుండెల్లో ఏదో తెలియని భయాన్ని కుమ్మరిస్తుంది. గుండె స్పందన పెరిగింది. శారీరక స్పర్శకోసం మనస్సు మరింత జాగృతం చేస్తుంది.

అద్దం ముందు డ్రెస్సింగ్ చేసుకుంటూ, ముందుకువంగి చీరె కుచ్చిళ్లు పోస్తున్న నాగవల్లిని చూస్తుంటే మనసు నెలవు తప్పింది. ముందుకు వంగినపుడు పమిట తొలగిపోయింది. తెల్లని, పల్చని, బిగువైన రవికలోంచి, సుందర మైన నిండైన ఎత్తైన వక్షోజాలు బహిర్గత మవుతున్నాయి. రవికలో యిముడలేక పోతు న్నట్లు రవిక అంచులు దాటి పొంగాయి.

ఆమె వంపుల సొంపుల్లో నలుగుతున్న మన్మథుని బాణాల వేడిని భరించ లేకుండా వున్నాడు.టెన్షన్ మితిమీరింది. నరాలు వీణా తంత్రులవలె వణికి పోయాయి. తన శరీరం మనసు స్వాధీనాన్ని కోల్పోయాయి. వెనగ్గా వెళ్ళి ఆమెను పొదివి పట్టుకోవాలనుకున్నాడు, ధైర్యం చాల్లేదు. నిగ్రహించుకున్నాడు.

" వల్లి! ఈరాత్రి నీతో సుఖించనది నేను బ్రతకలేను. ఈరాత్రి నీయవ్వనాన్ని నాకు పంచవూ?" తడబడుతూ అడిగాడు.

ఆమెకళ్లల్లో సిందూరపురంగు పైకుబికింది.

ఈ ఘడియ వస్తుందని నాగవల్లి ఎప్పుడో వూహించింది. ఆమెహృదయం మందారంలా ఎర్రబడింది.

నిశ్శబ్దం.

అంతవరకూ ఏదో తపనతో ఒళ్లు క్రమ్మిన ఆర్తితో వయస్సుతో నిమిత్తం లేని అంతర్మథన తాపంలో విలవిల్లాడిన భాను- సిగ్గుతో తప్పు చేశానన్న భావంతో నిలువెల్లా ఒణుకుతూ నేరం చేసిన వాడిలా నిలబడిపోయాడు ఆమెకండ్ల ముందు - కళాపిపాసి-భాను.

తొలకరి యవ్వనపు జల్లులు కూడా తడవని భాను. కడిగిన ముత్యంలాంటి భాను. తనకంటూ హృదయాన్ని విప్పిన భాను కోర్కెను తీర్చాలా ? ఎలా? ఆలోచనల్లో మునిగింది నాగవల్లి. పసి పిల్లవానిలా స్వచ్ఛంగా, తనహృదయం విరాగం తీస్తే అరాగానికి నాట్యమాడే భాను కోరిక ఎలా



ఫిన్‌లాండ్ దేశంలో వివాహాలకు హాజరయ్యే వారు బహుమతులు ఇవ్వకుండా తిరిగి రావడం సాధ్యపడదు. వచ్చేవారి మెడను కౌగిలించుకుని పెళ్ళికూతురు ఏడ్వడం మొదలు పెడుతుంది. వారి బహుమతి అందే వరకు ఈ విధంగానే సాగుతుంది. ఆ తరవాతే ఏడుపు ఆగుతుంది. మన దేశంలో కూడా పెళ్ళికూతుళ్ళు ఇలా మొదలెడితే...?

తీర్చటం? ఇంతకాలం భానుతో స్నేహం చేసింది యిందుకా? ఈ క్షణిక సుఖంతో భాను జీవితం...."ఛీ" అనుకుంది.

"రేపు రాత్రికి తప్పక నీకోరిక తీరుస్తాను భాను" అని మాత్రం అనగలిగింది.

చేతులతో ముఖాన్ని కప్పుకొని నిల్చున్న భాను వెనక్కి తిరిగి వెళ్లాడు.

నాగవల్లికి రాత్రంతా నిద్రపట్టలేదు.

భాను కోర్కెతీరనున్న రాత్రి రానేవచ్చింది. ఈరాత్రి నాగవల్లి సౌందర్యాన్ని కొల్లగొట్టు కోవాలనుకుంటున్నాడు – ఆనందాన్ని అందుకోబోతున్నానను కున్నాడు.

కానీ, భానుకు మిగిలింది 'నిరాశే'.

నాగవల్లి యింటికి తాళం వేసివుంది. ప్రక్కింటి పిల్లాడు 'ఓకవరు' తెచ్చియిచ్చాడు.

డియర్ భాను!

దయతో ఈ వుత్తరాన్ని పూర్తిగా చదువు. మనం పుట్టింది కొన్ని గొప్ప పనులు చేయటానికని తెల్సికూడా, ఏమీచేయకపోయిన "సినక్‌పాయిట్రేని" నేను. నాలోని ఉద్రేకాల జలపాతాల్ని, కన్నీటి గీతాల్ని, విప్లవరాగాల్ని, అనురాగాల నాదాల్ని, ఆశల తీరాల్ని, నిరాశాతి మిరాల్ని, పేకమేడల్ని కత్తులవంతెనల్ని నీక చెప్పకుండా యింకెవ్వరికి చెబుతాను? నా జీవితం ఒక అగ్ని పర్వతం. నీవు కోరిన కోర్కెకు ఆ అగ్ని పర్వతం బ్రద్దలయింది. అందుకే నీకు చెబుతున్నాను. అసలు నీకు చెప్పకోవటంలో ఒక తృప్తివుంది. ఆనందం వుంది.

అందరి అమ్మాయిల్లాగే నాకు పెండ్లైంది. పెండ్లైన రెండేళ్లకే కట్నం తేలేదన్న నెపంతో నానా హింసలకు గురి అయ్యాను. చివరికి భర్తయిచ్చిన విడాకులతో నా జీవితం చీకటి గుహల్లోకి నెట్టబడింది.

ఆచీకట్లో ఎన్నో రూపాలు, స్వప్నాలు, ఎన్నెన్నో చేదు నిజాలు నా స్మృతి పథంలో విజృంభించాయి, విడ్డూరంగా, ఓరగా, కోరగా, వాడిగా.

ఈమగజాతి మీద విముగు పుట్టింది. అసహ్యంవేసింది. 'థూ' అని ఉమ్మివేయాలనిపించింది.

అనాథశరణాలయంలో చేరాను. చదువును పునఃప్రారంభించాను. అక్కడే నేను చెడి పోయాను. నా శరీరం పరుల వశంగా బడింది. కష్టపడింపుగా, నేను ఎలాగో ఎమ్.ఏ. చదివి, చివరికి లెక్చరర్‌గా ఉద్యోగం సాధించాను. ఇంత స్థాయికి రావటానికి నా యవ్వనాన్ని ఎరగా పెట్టాను. అందుకే ఈ సమాజంపై, ఈ పురుషులపై తీరని పగ. మగజాతిని కూకటి వేళ్లతో నాశనం చేసేంతవరకు నిద్రపోనని ప్రతిజ్ఞ చేశాను.

సడలి పోని ధైర్యంతో సహజశక్తుల్ని పూర్తిగా వాడుకున్నాను. ఈ వయస్సులో వుపయోగ పడని శక్తులు వేస్టు అనుకున్నాను.

మనల్ని మభ్యపెట్టే సమాజాన్ని నన్ను ఆసరాగాతీసుకొని స్వార్థలాభాలు పొందేవాళ్లకు నేను వుపయోగపడ్డాను. అందుకే విచ్చలవిడిగా నా తనువును అమ్ముకున్నాను. కోరిన వారందరికీ నాశరీరాన్ని పరిచాను. పగళ్లు, రాత్రులు, రాత్రులు పగళ్లు. విపరీతంగా కామాంధుల కోర్కెలు తీరుస్తు కక్ష, పగతీర్చుకుంటూ డబ్బు సంపాదించాను.

లక్షలు, బంగాళాలు, బంగారాలు, తిరుగు లేకుండా సంపాదించాను. అనుకున్న శిఖరాలపై సుఖాల బావుటాలను ఎగురవేసే కోరికల్ని చవిచూశాను.

నామట్టూ నన్ను నవ్వించే సంఘటనలూ ఏడ్పించే పరిసరాల కదిలించే దృశ్యాలు – ఊగించే జీవితాలు ఎప్పుడూ వుంటాయి కన్నీళ్లు, చిరు నవ్వులు, కోపాలు, కష్టాలు, నిరాశలు, నిట్టూర్పులు, ఆనందం, జ్వరం, మైధునం, ప్రేమలు, ఈర్ష్యలు, ద్వేషాలకీర్తి, అపకీర్తి....యిలా ఎన్నో కలసిన రక్తం ముద్దమనిషి, వీటన్నిటిలో మనిషి వున్నాడు – మనిషిలో యివన్నీ వున్నవి. ఈ మనుషుల బలహీనతల్ని బాగా స్టడీ చేశాను. ఎక్కడ దెబ్బతీయాలో అక్కడ దెబ్బ కొట్టాను. అందుకే నేనంటే ఈ సంఘానికి అమితమైన గౌరవం.

కానీ, నాకు మాత్రం నీవంటేనే గౌరవం.

ఎనలేని గౌరవం–

భామలో ఒకే కళాకారుడున్నాడు-నీను మెత్తని ఎప్పు పశుత్వంలో నిద్రిస్తున్నలోకాన్ని తట్టిలేపే వేడికిరణాల సమదాయముంది. అందుకే భాను అంటే అంత యిష్టం.

భానులోవున్న కళాహృదయమంటే యిష్టం.

నీకుంచెలో తరతరాలకు పరిపడే చిత్రాలు రావాలి నీ స్నేహంలో ఆప్యాయతవుంది. హృదయ స్నేహతంత్రీ సమూహం వినదించింది. నిన్ను చూశాక, నీలోని కళాకారుణ్ని తట్టాక, మగాళ్లలో యింతటి గొప్ప హృదయం వుందా అని ఆశ్చర్యపోయాను. ఇంతకాలం నేను చేపట్టిన 'మగవినాశన' కార్యక్రమం గురించి నాకే వెగటు కలిగింది.

తుచ్ఛమైన వెధవలకు, ఫోర్లకు, త్రాగుబోతులకు, తల్లిరొమ్ములను గ్రద్దే దుర్మార్గులకు యిష్టం వచ్చిన రీతుల్లో నా నువ్వ నాన్ని పరిచాను. భానువంటి కళాకారునికి కొన్ని నిమిషాల పాటు నాతనువును అర్పించటంలో ఒక అర్థంవుంది. అదొక అదృష్టం కూడా.

కానీ, నాశరీరాన్ని నీవశం చేయలేక పోతున్నాను. ఎందుకంటే, నేను నిన్ను మనసారా ప్రేమిస్తున్నాను. నీకు మోడల్‌గా, నాలోని అందాల్ని నీముందుంచాను. నీలో వున్న కళాకారుడు, నాలోస్తబ్ధతగా వున్న పశుత్వాన్ని మేల్కొలిపాడు. అందుకు కృతజ్ఞతా పూర్వకంగా నీ కోర్కె తీర్చలేకపోతున్నాను. మానసికంగా నీలో పెనవేసుకొన్నాను. కానీ, శారీరకంగా నీకు కొన్ని వేల మైళ్లదూరంలో వుంటూవున్నాను. ఎందుకంటే, నిన్ను మన స్ఫూర్తిగా ప్రేమిస్తున్నాను. జన్మంటూ వుంటే, నీకు ప్రేయసిగా పుట్టినా, యింతగా నిన్ను ప్రేమించలేనేమో!

అందుకే, నిన్ను నిన్నుగా ప్రేమించుటకై, నీకు దూరంగా, సదూరంగా వెళ్తున్నాను. -

నాగవల్లి లాంటి పవిత్రమూర్తి

-స్నేహం లభించినందుకు భాను హృదయంలో సిరివెన్నెల..............

*

• ఆడవారి గొంతుక తీయగా ఉండటానికి కారణం టెస్టోస్టిరోన్ అనే హార్మోను లోపమే.

## ఆనంద్ బొమ్మకు కథ రాయండి!



ప్రముఖ చిత్రకారుడు శ్రీ ఆనంద్ గీసిన ఈ బొమ్మకు కథ వ్రాసి తగిన పారితోషికం పొందండి. కథ మీద పంపిక తేదీ తప్పనిసరిగా వేసి వెంటనే 'అభిలాష' కి పంపండి.

## గాంధీజీ ప్రోగ్రెస్ కార్డ్:

గాంధీజీకి మెట్రిక్యులేషన్ పరీక్షలో వచ్చిన మార్కులు......

| | | |
|---|---|---|
| ఆంగ్లం | - 200 కి - | 89 |
| గణితం | - 175 కి - | 59 |
| విజ్ఞానశాస్త్రం | - 100 కి - | 45 |
| భూగోళం | - 75 కి - | 34 |
| చరిత్ర | - 75 కి - | 20 |

ఈ వివరాలున్న మెట్రిక్యులేషన్ రిజిష్టర్ ఫొటో భావనగర్‌లో ఉన్న గాంధీ స్మృతి వస్తు ప్రదర్శన శాలలో ఉంది. ఆయనకు వచ్చిన మార్కులు తక్కువే కానీ ఆయన సృష్టించిన చరిత్ర అపారం.